# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# రాజైన దావీదు (రెండవ భాగము)


**వ్రాసిన వారు**: Edward Hughes

**వివరించిన వారు**: Lazarus

**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen


**కథ** 21 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu

దావీదు దక్షిణ ఇశ్రాయేలులో యూదావారికి రాజుగా ఉండగా, మిగిలిన భాగములో సౌలు కుమారుడైన ఇష్బోషెతు రాజుగా ఉన్నాడు. ఏడు సంవత్సరములు యుద్ధము జరుగగా దావీదు అంతకంతకు వర్ధిల్లాడు.



1

తన యిద్దరు సైనికుల చేతిలో ఇష్బోషెతు హత్య చేయబడ్డాడు.



2

అప్పుడు ఇశ్రాయేలు అన్నిగోత్రములనుండి ప్రజలు వచ్చి దావీదు రాజుగా పట్టాభిషేకము చేశారు. ఎట్టకేలకు ఇశ్రాయేలు రాజ్యమంతటిపై దావీదు రాజుగా చేయబడ్డాడు.



3

తాను రాజైన తరువాత దావీదు యెరూషలేమును పట్టుకొన్నాడు. అది దావీదు పురముగా పిలువబడింది. శత్రువులు రాకుండునట్లు దావీదు యెరూషలేముచుట్టూ ప్రాకారమును కట్టించాడు. ఫిలిష్తీయులను జయించుటకు మరియు శత్రువులపై యుద్ధము చేయుటకు దావీదు సైన్యము వెళ్ళింది.



4



ఆ తరువాత దావీదు దేవుని మందసమును యెరూషలేముకు తెప్పించాడు. దేవుడు మోషేద్వారా యిచ్చిన పది ఆజ్ఞలు మరియు కొన్ని ధర్మవిధులు దేవుని మందసములో ఉన్నాయి.

5



దేవుని పరిశుద్ధతను మరియు ఆయనకు విధేయత చూపాలనే విషయాలను మందసము ఇశ్రాయేలీయులకు గుర్తుచేసింది.

6



ప్రారంభదినములలో దావీదు అనేక యుద్ధములు చేయవలసి వచ్చింది. కాని దావీదు దేవునిముందు తనను తగ్గించుకొని ఆయన సహాయము కొరకు వేడుకొనేవాడు.

7



తాను మంచి రాజమందిరములో ఉండగా దేవుని మందసము డేరాలలో ఉండుట చూచి దావీదు నొచ్చుకొని దేవునికి ఒక గొప్ప మందిరము కట్టుటకు ...

8


... నిర్ణయించుకొని
ఆ విషయమును
నాతానుతో చెప్పగా
నీకు తోచినదంతము
చేయమని నాతాను
దావీదుతో చెప్పాడు.
9


ఆ రాత్రి
దేవుడు
దావీదునొద్దకు
ఒక సందేశాన్ని పంపించాడు.
"నా సేవకుడవైన దావీదూ, నీ దినములు సంపూర్ణములగునప్పుడు నీవు నీ
పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములోనుండి వచ్చిన
నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను.
10


అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును.
అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను"
అని దేవుడు నాతాను ప్రవక్త ద్వారా దావీదుకు తెలియజేసాడు.
11


యోనాతానును బట్టి నేను ఉపకారము చేయుటకు
సౌలు కుటుంబములో ఎవడైన కలడాయని దావీదు
విచారింపగా యోనాతానుకు కుంటికాళ్ళుగల
మెఫీబోషెతు ఉన్నట్టు తెలుసుకొని అతని
పిలిపించి- నీవు సదాకాలము నా
బల్లయొద్దనే భోజనము
చేయుదువని చెప్పాడు.
12


దావీదు దేవునికి విధేయత
చూపినంతకాలం దేవుడు అతనిని
వర్ధిల్లజేసాడు. ఒక దినాన అనుకోని
సంఘటన దావీదు జీవితములో
జరిగింది. దావీదు తన సైన్యమును
యుద్ధమునకు పంపి తాను
యెరూషలేములోనే
నిలిచిపోయాడు.
13


ఒకానొక దినమున
ప్రొద్దు గ్రుంకువేళ
దావీదు
పడకమీదనుండి
లేచి మిద్దెమీద
నడుస్తూఉన్నాడు.
14

అప్పుడు స్నానముచేస్తున్న ఒక స్త్రీ కనబడింది. ఆమె పేరు బత్షెబ. ఆమె భర్త తనయొద్ద సైన్యములో పనిచేయుచున్నప్పటికి దావీదు ఆమెతో పాపము చేశాడు. నేను గర్భవతిని అని ఆమె దావీదుకు తెలియజేసినప్పుడు తాను చాలా సమస్యలో ఉన్నట్టు దావీదు తెలుసుకొన్నాడు.





15



దేవుని యెదుట తన పాపమును ఒప్పుకొనుటకు బదులుగా దానిని కప్పిపెట్టుటకు దావీదు ప్రయత్నించాడు. కాని ఆ ప్రయత్నాలేవి ఫలించలేదు. దావీదు బత్షెబ భర్తయైన ఊరియాను యుద్ధములోనుండి పిలిపించి అతనిని యింటికి పొమ్మనిచెప్పాడు.

16



తన ఉద్దేశ్యం ఏమిటంటే పుట్టబోయే బిడ్డకు ఊరియానే తండ్రి అని అందరిని నమ్మించడం కోసం. తనతోటి సైనికులు యుద్ధభూమిలో ఉండగా తాను యింటివద్ద ఉండుటకు ఊరియా యిష్టపడక రాజు యింటి ద్వారము వద్దనే నిద్రించాడు.

17

దావీదు మరింత ఘోరమైన పాపము చేశాడు. ఊరియాను గట్టిగా యుద్ధము జరుగుచోట ఉంచి చంపబడునట్లు ఒక ఉత్తరమును వ్రాసి దానిని ఊరియా ద్వారానే పంపించాడు. అతడు చనిపోయినపుడు అతని భార్యయైన బత్షెబను దావీదు తన భార్యగా చేసుకొన్నాడు.



18



దేవుడు తన సేవకుడైన నాతానును దావీదు వద్దకు పంపి అతడు చేసిన పాపమును తెలియజేసాడు. ధనవంతుడు పేదవాడిని గురించిన కథను నాతాను దావీదుకు చెప్పాడు. ధనవంతునికి అనేక వందల గొఱ్ఱెలు ఉన్నాయి. కాని పేదవానికి ఒకేఒక గొఱ్ఱెపిల్ల ఉంది, దానిని అతడు తన సొంతకూతురిలా చూసుకొన్నాడు.

19

మార్గస్థుడొకడు ధనవంతుని యొద్దకు రాగా తన గొఱ్ఱెలలో దేనిని ముట్టక, ఆ దరిద్రుని గొఱ్ఱెపిల్లను పట్టుకొని తన వద్దకు వచ్చినవానికి భోజనము సిద్ధముచేశాడు.



20

దావీదు దానిని విని కోపముతో
“అట్టి పనిచేసినవాడు
మరణమునకు పాత్రుడు” అని
నాతానుతో అన్నాడు.



21

ఆ మనుష్యుడవు నీవే అని నాతాను దావీదుతో చెప్పాడు. ధనవంతుడు చేసిన తప్పు కంటె దావీదు పెద్దతప్పు చేశాడు.



22

దావీదు చేసిన దుష్కార్యమును దేవుడు అతనికి చూపించాడు. తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడి నేను పాపముచేశానని దేవుని సన్నిధిలో ఒప్పుకొన్నాడు. దేవుడు దావీదు చేసిన పాపమును క్షమించాడు.
కాని బత్షెబకు పుట్టిన బిడ్డ చనిపోయింది.



23

దావీదు చేసిన భయంకరమైన పాపమును దేవుడు క్షమించాడు. బత్షెబకు మరియొక కుమారుడు పుట్టగా అతనికి సొలొమోను అను పేరు పెట్టారు. దావీదు తరువాత అతడు ఇశ్రాయేలు రాజ్యాన్ని పరిపాలించాడు. దావీదుకు ఇంకనూ అనేక మంది పిల్లలు పుట్టారు. వారిలో కొందరు దావీదుకు దుఃఖము పుట్టించారు.



24

రాజైన దావీదు (రెండవ భాగము)

ఈ కథను మనము బైబిలులో

**2** సమూయేలు **1-12** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!